# వాస్తవం డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం 28.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## పెళ్లైన పురుషుడు సహజీవనం చేయటం తప్పు కాదు



2లో..

# ఢిల్లీలో లాబీ చేస్తా గల్లీలో పని చేస్తా

నూతన రాజకీయ పార్టీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు.





## ఏప్రిల్ 25న కొత్తపార్టీ

2లో..

- కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు..
- ఏప్రిల్ 25న జెండా ఆవిష్కరణ
- ఉదయం 10 గంటలకు కొత్త పార్టీ ప్రకటన
- ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు తరలిరావాలి
- యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తాం
- ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి పార్టీ ఏర్పాటు
- బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యం
- అందరూ మెచ్చేలా పార్టీ ఉంటుంది
- సర్వోదయ తెలంగాణ రావాలి
- మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము
- మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన

# చూచువారికి చూడముచ్చటగా...

### అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

### సీఎం సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాల సమర్పణ

### రూ. 351 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వాస్తవం : భద్రాచలం , మార్చి 27:**

భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్రస్వామి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి పెళ్లి కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు.



**భక్తులతో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం..**

భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం పొందారు.భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగు నీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు.

**ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహిం చారు. కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఎరువుల కొరత లేదు

## ఆందోళన వద్దు.. లోక్‌సభలో జేపీ నడ్డా



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఘర్షణలు కారణంగా ఎరువులు, ముడి పదార్థాల రవాణాలో ఆలస్యం చోటుచేసుకుని రైతులు ఇబ్బందులు పడుతున్నారంటూ వస్తున్న వార్తలపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా (జ్రీ చీఖనుఖ) లోక్‌సభలో స్పందించారు. ఎరువులపై యుద్ధ ప్రభావం పడకుండా రైతుల అవసరాలకు సరిపడా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ఔషధాల తయారీకి ఇతర దేశాల నుంచి ముడిసరుకు దిగుమతిపై ఆధారప డటాన్ని తగ్గించుకునేందుకు కూడా చర్యలు చేపట్టామని చెప్పారు. ముడిసరుకుల దిగుమతి విషయంపై ఒక్క దేశం పైనే ఆధారపడకుండా ప్రత్నామ్నాయ మార్గాలను అన్వే షిస్తున్నామని, ఇప్పటికే పలు దేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకున్నామని నడ్డా వివరించారు. ఔషధాల తయారీకి ఇతర దేశాల నుంచి ముడి సరుకు దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు కూడా చర్యలు చేపట్టామని చెప్పారు.దీనికిముందు, పశ్చిమాసియాలో పరిస్థితిపై సమీక్షించేందుకు కేంద్ర మంత్రి వర్గం మంగళవారం సమా వేశమైంది. ఇందులో ప్రధానంగా ఎరువుల లభ్యత, సరఫరాపై చర్చించారు. ఖరీ ఫ్ సీజన్ వరకూ ఎలాంటి కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా సరఫరా చేయ గలమని సమావేశం ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చినట్టు విశ్వసనీయ వర్గాల సమాచా రం. అయితే పశ్చిమాసియాలో సంక్షోభం ఇలాగే కొనసాగితే ఎరువుల ఉత్పత్తి 0.6 నుంచి 0.9 మిలియన్ టన్నుల మేరకు తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి, ఆరోగ్య, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మ్యాన్‌ను 12 గంటల పాటు విచారించిన ఐటీ అధికారులు



**ఢిల్లీ:** తెలంగాణ హాకీ చైర్మన్, హోప్ ఫౌండేషన్ ప్రతినిధి, గోల్డ్ మ్యాన్ కొండ విజయ్ కుమార్‌ను ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు గురువారం అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. దాదాపు 12 గంటలపాటు వివిధ కోణాల్లో ఆయనపై ఐటీ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. విజయ్ పేరుపై ఉన్న స్థిర, చర ఆస్తులపైనా ఆరా తీశారు. హాకీ ఇండియా అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా ఢిల్లీకి వెళ్లిన కొండ విజయ్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు.హాకీ అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా గురువారం నాడు ఢిల్లీకి విజయ్ బయలుదేరారు. అయితే, శంషాబాద్ ఎయిర్ పోర్టులోనే అతన్ని అడ్డుకున్న ఐటీ అధికారులు పాన్ కార్డును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతను ఢిల్లీ వెళ్లగా అక్కడి ఐటీ అధి కారులు అదుపులోకి తీసుకున్నారు. విజయ్ ఒంటిపై ఉన్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్ పోర్టులోనే విచారణ ప్రారంభించారు. దాదాపు 12 గంటల పాటు విచారణ సాగింది. అతని అభ్యర్థన మేరకు అవార్డుల ప్రదానోత్సవానికి వెళ్లేందుకు తాత్కాలిక అనుమతి ఇచ్చారు. పిలి చినప్పుడు మరోసారి విచారణకు రావాలని అతనికి చెప్పినట్లు తెలుస్తోంది.

## జైశెట్టి రమణయ్య మృతి

### సంతాపం తెలిపిన బీఆర్‌ఎస్ అధినేత



ప్రముఖ చరిత్రకారుడు, కేసీఆర్ గురువు డాక్టర్ జైశెట్టి రమణయ్య కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన జగిత్యాలలోని తన నివాసంలో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తనకు చదువు చెప్పిన గురువు రమణయ్య మరణం పట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతిపట్ల సంతాపం ప్రకటించారు.తనకు గురువుగా, అత్యంత ఆత్మీయుడైన రమణయ్యతో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. రమణయ్య సిద్దిపేటలో లెక్చరర్ గా పనిచేస్తున్న సమయంలో, తను ఇంటర్మీడియట్ విద్యార్థిగా తన దగ్గర విద్యన భ్యసించిన సందర్భాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి మరణంతో శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రమణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కాగా..1971లో సిద్దిపేట జూనియర్, డిగ్రీ కాలేజీలో హిస్టరీ లెక్చరర్‌గా డా. జైశెట్టి రమణయ్య పని చేశారు. చిన్న వయ సులోనే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన అరుదైన వ్యక్తిగా, జగిత్యాలలో మొట్టమొదట పొందిన డాక్టరేట్ పొందిన పరిశోధన విద్యార్థిగా ఆయన పేరొందారు. "సౌత్ ఇండియా టెంపుల్స్" అనే పరిశోధనాత్మక గ్రంథాన్ని సమర్పించి జైశెట్టి రమణయ్య పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను పొందారు.

# దేశ రక్షణలో మరో ముందడుగు

### 2.38 లక్షల కోట్లతో యుద్ధ విమానాల కొనుగోలుకు ఆమోదం

భారతదేశం రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసుకొనే దిశగా కీలక ముందడుగు పడింది. ఆధునిక పరిస్థితులకు తగ్గట్టుగా సైనిక అవసరాల కోసం భారీగా యుద్ధ విమానాల కొనుగోలుకు డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (ణూజ) ఆమోదం తెలిపింది. రూ.2.38 లక్షల కోట్లతో యుద్ధ విమానాలను కొనేందుకు రక్షణ శాఖకు అనుమతి లభించింది. ఈ విషయాన్ని శుక్రవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ (=ఖుఅఫ్ష్ర ాఆఅస్త్రష్ట) ఎక్స్ వేదికగా వెల్లడించారు.ఆధునిక కాలానికి తగ్గట్టుగా భారత దేశ సైనిక శక్తిని, తెగువను దుర్భేద్యంగా మార్చుకునే దిశగా మరో అడుగు పడింది. డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ శుక్రవారం రూ.2.38 లక్షల కోట్ల యుద్ధ విమానాల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్త విమానాల కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదన (యాక్సెప్టన్స్ ఆఫ్ నెస్సెసిటీ)కు డీఏసీ అంగీకరించింది. దాంతో, సైన్యం, వాయుసేన, కోస్ట్ గార్డ్ విభాగానికి అవసరమైన యుద్ధ విమానాలను కొనే ప్రక్రియ వేగవంతం కానుంది.





## ముఖ్యమంత్రి పదవికి 30న నితీశ్ రాజీనామా

2లో..

# ఢిల్లీలో లాబీ చేస్తా గల్లీలో పని చేస్తా

నూతన రాజకీయ పార్టీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు.






## ఏప్రిల్ 25న కొత్తపార్టీ

- కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు..
- ఏప్రిల్ 25న జెండా ఆవిష్కరణ
- ఉదయం 10 గంటలకు కొత్త పార్టీ ప్రకటన
- ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు తరలిరావాలి
- యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తాం
- ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి పార్టీ ఏర్పాటు
- బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యం
- అందరూ మెచ్చేలా పార్టీ ఉంటుంది
- సర్వోదయ తెలంగాణ రావాలి
- మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము
- మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన

**నిజామాబాద్, మార్చి 27:** నూతన రాజకీయ పార్టీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్ లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్య˝ర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఓ మహిళగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమ వుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు.తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను. ఈ మట్టి మంచిది. ఇక్కడి నుంచి తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ఉన్నప్పుడు.. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయమన్నారు కవిత. రోజు ప్రజల అవస్థలు చూశామని వ్యాఖ్యానించారు. అందుకోసమే ఓ కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అందరూ మెచ్చేలా పార్టీ ఉంటుందని, సర్వోదయ తెలంగాణ రావాలని కవిత కాంక్షించారు.'మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా కొత్త పార్టీ రాబోతోంది. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.



## పెళ్లైన పురుషుడు సహజీవనం చేయటం తప్పు కాదు..

అలహాబాద్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. పరస్పర అంగీకారంతో పెళ్లైన పురుషుడు, వయోజనురాలైన (మేజర్) మహిళతో సహజీవనం చేయటం తప్పుకాదని, సదరు పురుషుడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవటం కుదరదని కోర్టు తేల్చి చెప్పింది. పౌరుల హక్కులను పరిరక్షించేందుకు తాము తీసుకునే చర్యలు సామాజిక అభిప్రాయం లేదా నైతికతకు లోబడి ఉండవని స్పష్టం చేసింది. ఉత్తర ప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌కు చెందిన ఓ పెళ్లైన పురుషుడు, పెళ్లి కాని అమ్మాయి సహజీవనం చేస్తున్నారు. యువతి తల్లి ఆ జంటపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.పోలీసులు వారిపై కేసు ఫైల్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీస్ కేసును కొట్టి వేయాలంటూ జంట అలహాబాద్ కోర్టును ఆశ్రయించింది. కోర్టులో క్రిమినల్ రిట్ పిటిషన్ వేసింది. జంట వేసిన రిట్ పిటిషన్‌పై కోర్టు తాజాగా విచారణ జరిపింది. జంటకు మద్దతుగా తీర్పును వెలువరించింది. నైతికత వేరు చట్టం వేరని కోర్టు పేర్కొంది. జంటను అరెస్ట్ చేయవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. యువతి కుటుంబసభ్యుల నుంచి జంటకు ఎలాంటి హానీ కలుగకుండా చూసుకోవాలని కూడా ఆదేశించింది.జంట ఇంటికి వెళ్ల వద్దని యువతి కుటుంబసభ్యులకు సూచించింది. నేరుగా లేదా ఫోన్ ద్వారా లేదా థర్ట్ పార్టీ ద్వారా జంటతో సంప్రదింపులు కూడా జరపవద్దని అంది. జంట భద్రతను స్థానిక పోలీస్ చీఫ్‌కు అప్పగించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 8వ తేదీకి వాయిదా వేసింది.

## వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం



**వాస్తవం : శేర్లింగంపల్లి**

ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు అధ్యక్షత వహించారు.ఈ పవిత్ర వేడుకలో అమ్మాయి తరఫున అట్టేపల్లి పురుషోత్తం,దయాకర్ వారి కుటుంబ సభ్యులు, అబ్బాయి తరఫున నాగిశెట్టి ప్రసాద్ పిల్లి నాగరాజు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముప్వ సత్యనారాయణ మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,రఘునాథ్ రెడ్డి,పురుషోత్తం యాదవ్ రామకృష్ణ గౌడ్ మహేష్ యాదవ్,గంగాధర్,నాగులు పటేల్. కిరణ్ యాదవ్ అట్టేపల్లి పురుషోత్తం సమ్మెట ప్రసాద్ , అట్టేపల్లి శ్రీరాములు , అట్టేపల్లి దయాకర్ , పిల్లి నాగరాజు డాక్టర్ రవికుమార్ రాజేంద్ర ప్రసాద్ చౌదరి మొహమ్మద్ కాజా నాగిశెట్టి వినీత్ తంగెళ్ల సాయి తేజ అట్టేపల్లి ప్రశాంత్ నాయుడు చంద్రహాస్ రాజశేఖర్ గిరి వినోద్ శ్రీకాంత్ చంద్రికా కల్పన ప్రీతి కమిటీ సభ్యులు కాలనీ మరియు మీడియా మిత్రులు పుట్ట వినయ్ మరియు కబీర్. ఎ ఆర్ పి టీం సభ్యులు పాల్గొన్నారు.ఈ వేడుకలో కాలనీ నివాసితులు భక్తిశ్రద్ధలతో పాల్గొని, శ్రీ సీతారాముల వారి దివ్య కల్యాణాన్ని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఎంతో వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి, పాల్గొన్న భక్తులకు భోజన సదుపాయం కల్పించారు.ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహక కమిటీ సభ్యులకు, సహకరించిన అందరికీ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పదవికి 30న నితీశ్ రాజీనామా



**పాట్నా:** బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చి 30న సీఎం, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈనెల 16న రా జ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. రాజ్యాంగ ప్రకా రం ఒక వ్యక్తి ఒకేసారి రెండు సభల్లో పద వులు నిర్వహించరాదు. ఒక పదవిని 14 రోజుల్లోపు వదులుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బిహార్ శాస నసభ, శాసన మండలికి మార్చి 29 వర కూ విరామం ఇచ్చారు. తిరిగి ఉభయసభలు ఈనెల 30న సమావేశమవుతాయి. అదే రోజు నితీశ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనుండటం దాదాపు ఖారారైందని చెబుతున్నారు. మార్చి 16న బిహార్ నుంచి రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. మొత్తం 37 రాజ్యసభ స్థానాల కు ఖాళీ ఏర్పడగా, బిహార్, ఒడిశా, హర్యానాలోని 11 సీట్లకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. తక్కిన స్థానాలకు ఎన్నికలకు ముందే పోటీలేకుండా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిఘా

### మూడు నెలల్లో 45 కేసులు నమోదు
### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టే దిశగా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టి నిఘాను కఠినతరం చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తు ఇసుక త్రవ్వకాలు, రవాణా చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరా చేయాలని,అక్రమంగా ఇసుక రవాణా కు నిల్వలు ఉంచిన వారిపైనా కేసులు నమోదు చేసి,సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.గడిచిన మూడు నెలల వ్యవధిలో జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వరుస దాడులు నిర్వహించి మొత్తం 45 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఇకపై కూడా అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి సడలింపు లేకుండా కఠినంగా వ్యవహరించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఇసుక అక్రమ రవాణా, లేదా అక్రమ నిల్వలపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

# ప్రతి సమస్యకు మార్గం

### లోక్ అదాలత్ వినియోగించుకోండి
### ఎస్సై రాహుల్ రెడ్డి పిలుపు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో కేసులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రాహుల్ రెడ్డి పిలుపునిచ్చారు. 28-03-2026 శనివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా వివాదాలను శాంతియుతంగా, రాజీ మార్గంలో త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు.ఎస్సై మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలు చర్చించుకుని పరస్పర సమ్మతితో సమస్యలకు ముగింపు పలకవచ్చని పేర్కొన్నారు.లోక్ అదాలత్‌లో పరిష్కరించగల కేసులు:రాజీకి అనువైన క్రిమినల్ (కంపౌండబుల్) కేసులు సివిల్ వివాదాలు ఆస్తి విభజన కేసులు కుటుంబ, వైవాహిక సమస్యలు బ్యాంకు బకాయిల వసూలు విద్యుత్ చౌర్యం కేసులు చెక్ బౌన్స్ కేసులు తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.ప్రజలకు ముఖ్య సూచనలు: ఇరుపక్షాల సమ్మతితోనే రాజీ సాధ్యం లోక్ అదాలత్‌లో కుదిరిన రాజీ చట్టపరంగా తుది తీర్పుగా పరిగణించబడుతుంది.లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరగా పరిష్కారమై, బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# అన్నా రామన్న మా బాధలు ప్రభుత్వానికి తెలియజేయండి

### ఆరెకటి సంఘం వినతి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఆరెకటి సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర ఆరెకటి అభివృద్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాల్కర్ శ్రీనివాస్ శుక్రవారం మాజీ మంత్రి కేటీ రామారావు. కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరెకటిక సమాజానికి తక్షణమే రూ. 500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కృషి చేయాలని ప్రభుత్వానికి తెలుపగలరు.. మేకల మార్కెట్లలో ఆరెకటిక వ్యాపారాల ద్వారా ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం వస్తున్నప్పటికీ, ఆ సమాజానికి తగిన ప్రాధాన్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఆరెకటిక సమాజానికి బీసీ-ఏ హోదా కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలని, పోటీ వ్యాపార పరిస్థితుల్లో వారి జీవనోపాధి కష్టాల్లో ఉందని తెలిపారు. ఆరెకటి ఆత్మగౌరవ భవనం కోసం గతంలో మంజూరైన ఎకరం భూమి ఓటి నిధులు మంజూరు చేసిన విషయం ప్రభుత్వానికి తెలపండి, ఇప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.ఈ సమస్యలన్నింటినీ అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన కేటీఆర్ రామారావు ఆరే కటిక.సమాజ సమస్యలను అసెంబ్లీలో తప్పకుండా ప్రస్తావిస్తానని , మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# వైభవంగా రాములోరి కళ్యాణం



### కళ్యాణం జరిపించిన కౌన్సిలర్ చిట్టిబాబు

వాస్తవం : అందోల్

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొనిలోక కళ్యాణర్థం జరిగే రాములవారి కళ్యాణం జోగిపేట పట్టణంలో రంగ రంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని మూడు ప్రాంతాలలో జరిగిన రాముల వారి కళ్యాణం తిలకించేందుకు వేలాదిమంది భక్తులు హాజరు కాగా కళ్యాణం వైభవంగా జరిగింది. పట్టణంలోని తూర్పున పబ్బతి హనుమాన్ దేవాలయంలో, 15వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు కళ్యాణం జరిపించగా,పడమరన శ్రీ రాముల వారి ఆలయంలో కళ్యాణం జరిపించారు, పట్టణ నడి బొడ్డులోని క్లాక్ టవర్ వద్ద వీర హనుమాన్ దేవాలయంలో రాముల వారి కళ్యాణం చూడ ముచ్చటగా జరిగింది. ఎటు చూసినా జైశ్రీరామ్ నినాదాలు పట్టణమంతా రామ్ రామ్ శబ్దాలతో భక్తకోటి పునీతులయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి నాయకులు పాల్గొని రాముల వారి కళ్యాణం తిలకించారు. కాంగ్రెస్ నుంచి మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ నుంచి అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బిజెపి నుంచి విహెచ్పీ ,ఆర్ఎస్ఎస్, కార్యకర్తలు పాల్గొని రాముల వారి కళ్యాణం తిలకించారు. అన్ని దేవాలయాలలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.మండుటెండను సైతం లెక్కచేయకుండా మహిళలు రాముల వారి కళ్యాణానికి హాజరయ్యారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ వైభోగ మహోత్సవం

### భక్తి, ఐక్యతకు ప్రతీకగా కనుల పరిమళం"



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలంలోని పౌనూర్ గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధిలో.సీతారాముల కళ్యాణం వారి దివ్య కళ్యాణ మహోత్సవం గ్రామ పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవం గ్రామ ప్రజలందరికీ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచి, భక్తి భావాన్ని మరింతగా పెంపొందించింది.వేద మంత్రోచ్ఛారణల మధ్య, సంప్రదాయ పద్ధతుల్లో జరిగిన ఈ కళ్యాణం ప్రతి ఒక్కరినీ ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లింది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దివ్య దర్శనం పొందుతూ, కన్నుల పండుగగా ఈ వేడుకను ఆస్వాదించారు.ఈ సందర్భంగా భక్తులు ప్రపంచ శాంతి, సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేశం, ప్రపంచం యుద్ధాల నుంచి విముక్తి పొంది శాంతియుతంగా ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అసూయ, అహంకారం, మనస్పర్ధలు తొలగి "వసుధైవ కుటుంబకం" భావనతో అందరూ ఒక కుటుంబంగా జీవించాలని ప్రార్థనలు గంభీరంగా మార్మోగాయి.మహోత్సవంలో పాల్గొన్న పండితులు ఒక ముఖ్యమైన సందేశాన్ని వెల్లడించారు."ఎవరైతే భక్తి శ్రద్ధలతో, మనస్ఫూర్తిగా శ్రీ సీతారామచంద్ర వారిని ప్రార్థిస్తారో, వారి కుటుంబాలు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లుతాయి" అని వారు పేర్కొన్నారు. ఈ వాక్యాలు భక్తుల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచాయి.ఈ మహోత్సవం గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని మరింత బలపరిచింది. భక్తులు తమ కోరికలు నెరవేరాలని, ప్రతి ఇంటిలో ఆనందం నిండాలని, శ్రీ సీతారాముల కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ వేడుకను ఘనంగా నిర్వహించిన గ్రామ పెద్దలు, నిర్వాహకులు ప్రశంసలు అందుకున్నారు. జైపూర్ మండల ప్రజలు సమిష్టిగా నిర్వహించిన ఈ మహోత్సవం నిజంగా ఒక కనుల పండుగగా నిలిచి, భక్తి, శాంతి, ఐక్యత సందేశాలను సమాజానికి చాటిచెప్పింది.భక్తి ఉన్న చోట శాంతి ఉంటుంది..ఐక్యత ఉన్న చోట ఆనందం ఉంటుంది...శ్రీ సీతారాముల ఆశీస్సులు ఉన్న చోట సమాజం సుభిక్షంగా వర్ధిల్లుతుంది.

# సత్వర సేవలకు సంజీవని 108 అంబులెన్స్ వాహనం

## త్వరిత స్పందన , 2000 పైన అత్యవసర సేవలు

వాస్తవం : హుస్నాబాద్

ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర సమయంలో సేవలు అందించి ప్రాణాపాయ స్థితి నుండి క్షతగాత్రులను కాపాడడం లో 108 అంబులెన్స్ వాహనం అందిస్తున్న సేవలు అమోఘం. ప్రమాదం జరిగిన కొద్ది వ్యవధిలోనే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడడంలో ముందుంటున్నది. కొన్ని నివేదికల ప్రకారం ప్రతి 30 నిమిషాలకు 108 వాహనం ఒక ప్రాణాన్ని కాపాడుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని గణాంకాలు చెప్తున్నాయి. వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపుతూ ప్రమాదం జరిగితే మేమున్నాం అంటూ పరిగెత్తే రథచక్రాలే 108 అంబులెన్స్ వాహనాలు. సమస్య ఎటువంటిదైనా కావచ్చు సకాలంలో ఆసుపత్రికి చేరవేస్తున్నాయి. అయితే పగలు, రాత్రి అనే తేడా లేకుండా 24x7 నిరంతరం ఫోన్ మోగిన వెంటనే క్షతగాత్రుల యొక్క జిపిఎస్ ద్వారా స్థానాన్ని సులభంగా గుర్తించి అత్యవసర సేవలు వేగంగా అందిస్తున్నాయి.108 అంబులెన్స్ సేవలు ప్రమాద బాధితులు గర్భిణీ స్త్రీలు తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారిని ఉచితంగా ఆసుపత్రికి తరలిస్తారు. ఈ సమయంలో 108 అంబులెన్స్ వాహనంలో ఉన్న ఆక్సిజన్ సిలిండర్, పల్సాక్స్ మీటర్, బీపి ఆపరేటర్, పోర్టబుల్ ఆక్సిజన్ సిలిండర్, మందులు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్(ఈఎంటి) బేసిక్ లెవెల్ సపోర్ట్, అడ్వాన్సుడ్ లైఫ్ సపోర్ట్ ద్వారా ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రికి చేరవేస్తారు. గుండెపోటు, శ్వాస కోశ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు, పాముకాటు, విష ప్రయోగం వంటి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సేవలు అందిస్తారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించడం లో ఈ సేవలు ఎంతో ఉపయోగకరం.హుస్నాబాద్ లో 2000 లకు పైగా ప్రాణాన్ని నిలిపిన 108.హుస్నాబాద్ ప్రాంతంలో ఉన్న108 అంబులెన్స్ లు రెండింటి ద్వారా సంవత్సర కాలంలో 2000 ల మందికి పైగా అత్యవసర సేవలు అందించి ప్రాణాపాయ స్థితి నుండి క్షతగాత్రులను రక్షించారు. ఇందులో రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులు 300 మంది ఉండగా, ప్రసవ కేసులు 200 లకు పైగా, హార్ట్ ఎటాక్, బీపీ, పాయిజన్, ఉరి వేసుకోవడం, అనారోగ్య బాధితులు 1500 లకు పైగా ఉన్నారు. వీరు అంతా 108 అంబులెన్స్ ద్వా




రా సేవలు పొంది కోలుకున్న వారు కావడం గమనార్హం.సిబ్బంది పనితీరుమెచ్చుకోదగిందే...కంటిమీద కునుకు లేకుండా తమకు కేటాయించిన సమయంలో డ్యూటీని సక్రమంగా నిర్వహిస్తూ ఫోన్ వచ్చిన వెంటనే ఆపద్బాంధవుడిలా 108 వాహనంలో వెళ్లి మీకు మేమున్నాం అంటూ భరోసా కల్పిస్తూ, గుండె ధైర్యం చెబుతూ ఉన్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ గంగర వేణి రాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, నాగిరెడ్డి విష్ణు వర్ధన్, రాజు లు అలాగే పైలెట్లు మర్యాల రాజిరెడ్డి, బొల్లంపల్లి జగన్, గూడ రవీందర్ రెడ్డి, మర్యాల సతీష్ రెడ్డి సిబ్బంది పనితీరు సమయస్ఫూర్తితో నిండినది. ఫోన్ వచ్చిన వెంటనే ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్ లో ఎక్కిస్తాం. ఈ సమయంలో పేషెంట్లకు గానీ, క్షతగాత్రులకు గాని సొంత మనుషుల కంటే ఎక్కువ ఆత్రుత మాకు ఉంటుంది. వీరిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడాలి అన్న సమయంలో వారి యొక్క పరిస్థితిని చూసి మా కళ్ళలో నీళ్లు తిరుగుతాయి. కానీ వారు కొన్ని రోజులు,నెలల తర్వాత కోలుకొని మాకు కృతజ్ఞతలు తెలియజేస్తారు. దీవెనలు ఇస్తారు. అప్పుడు మాకు అవి ఎంతో సంతోషాన్ని కలిగిస్తాయి. మేము చేసే ఈ పని ఎంతో పుణ్యం చేసుకుంటే గాని రాదని మేము భావిస్తాం.గూడ రవీందర్ రెడ్డి, పైలట్...గోల్డెన్ అవర్...ప్రమాదం బారిన పడిన క్షతగాత్రులకు గోల్డెన్ అవర్ (కీలకమైన మొదటి గంట) అనేది అతి ముఖ్యమైన సమయం.108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించే సమయం లో ఇచ్చే ప్రథమ చికిత్స ముఖ్యమైనది. ఇక్కడే కొంత వారికి ఊరట లభిస్తుంది. అందువల్ల 108 అంబులెన్స్ వాహన సేవలను తప్పనిసరిగా అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం కార్యక్రమం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో దేవాలయాల్లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా వీక్షించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ , ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, నంది కిషన్ , ఏఎంసీ డైరెక్టర్ మెండే సీను , బుచ్చగౌడ్, గుర్రాల రాజారెడ్డి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ముస్త్యాల గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం పచ్చని తోరణాలు, రంగురంగుల పూల అలంకరణలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించబడింది. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కళ్యాణ మండపం భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.వేద పండితులు వేద మంత్రాల ఘోషల మధ్య, సంప్రదాయ విధానాల ప్రకారం సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, హారతుల మధ్య కళ్యాణ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది.మహోత్సవానికి ముస్త్యాల గ్రామంలో భారీగా భక్తులు తరలివచ్చారు. మహిళలు, యువకులు, వృద్ధులు భక్తి భావంతో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నడిపెల్లి రాజేశ్వర్ రావు జక్కుల యాదగిరి , మల్లారెడ్డి విజేందర్ రెడ్డి,సుందిల్ల సురేష్, బొద్దుపల్లి రవీందర్,మచ్చ రవీందర్, కొండ్ర అంజయ్య, సుధామల రాజమౌళి, నూగురి వేణుగోపాల్, కొబ్బరి నేను రామచంద్రావు, కోమిరినేని శ్రీనివాసరావు మరియు ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేందర్ ఉప సర్పంచ్ బేసినేని వినోద వార్డ్ సభ్యులు నీలం శ్రీనివాస్ గోసిక విజయ్ సుందిళ్ల శారద దేగ సందీప్ గోషిక నరసయ్య. గుమ్మడి మల్లయ్య నడిపెల్లి ఉమామహేశ్వరరావు గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి, విప్

## భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

## హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వాస్తవం : వేములవాడ

శ్రీరామ నవమి సందర్భంగా వేములవాడలో శుక్రవారం నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అంతకుముందు మంత్రిని ఆలయ అతిథి గృహంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ వేడుకలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఆధ్వర్యంలో శివార్చన స్టేజీ వద్ద నిర్వహించనుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అందజేసేందుకు వచ్చి శ్రీ భీమేశ్వర స్వామి ఆల



యానికి చేరుకోగా, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, శ్రీ సీతారాముల కళ్యాణానికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఆర్ డిఓ రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, డీఎస్పీ శ్రీనివాసులు,తహసీల్దార్ జయంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీపీపీలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

వాస్తవం : జైపూర్

శ్రీరామనవమి సందర్భంగా సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమై భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎస్టీపీపీ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సి.హెచ్. చిరంజీవి గారి దంపతులు, జీఎం (ఇ �dఎం) పర్చేస్ అండ్ ఓ ఎం శ్రీ మదన్ మోహన్ గారి దంపతులు, ఏజీఎం (ఇ ఎం) శ్రీ వి.వి. సుధాకర్ రెడ్డి గారి దంపతులు, డీజీఎంలు శ్రీ ఎం.వి. వేణుగోపాల్, శ్రీ జనగామ శ్రీనివాస్, శ్రీ డి. పంతుల దంపతులు,ూవీూ సంస్థకు చెందిన శ్రీ వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే ఎస్టీపీపీ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు, ఇతర ఏజెన్సీల సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం టౌన్షిప్‌లో స్వామివారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. భక్తులు భజనలు, హారతులతో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. కార్యక్రమం భక్తి ఉత్సాహాల నడుమ విజయవంతంగా ముగిసింది.



# ఉపాధ్యాయుడికి సన్మానం




వాస్తవం : బీర్కూరు

తన 36 ఏళ్ల సర్వీస్ లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు రాధాకృష్ణ అని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కుశాల్ ఎంఈఓ వెంకన్న అన్నారు బీర్కూర్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాధాకృష్ణ పదవి విరమణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

# వైభవంగా సీతారాముల పట్టాభిషేకం

సాంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతు వేడుకకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి దంపతులు

ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేత

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సీఎంతో పాటు వేడుకలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, పలువురు రాష్ట్ర మంత్రులు

భక్తులతో పోటెత్తిన భద్రగిరి

భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం







వాస్తవం : భద్రాచలం

ఆదర్శ దంపతులైన సీతారాముల కల్యాణానికి భద్రాచలం క్షేత్రం పెట్టింది పేరు. భద్రాద్రిలో మార్చి 27న శ్రీ సీతారామ కల్యాణం, 28న శ్రీరామ పట్టాభిషేకం జరగనుంది.రాముని కల్యాణం అత్యంత వైభవంగా దక్షిణ అయోధ్యగా అలరారే భద్రాచల పుణ్యక్షేత్రంలో ఆరుబయట జరిపించడమనే సంప్రదాయం సర్వమానవ సౌభ్రాతృత్వానికి చిహ్నంగా నిలుస్తోంది.భద్రాచలం సర్వ సంపదలకు నిలయం.సకల జన, లోక సంరక్షణే శ్రీరామనవమి పరమార్థం. శ్రీరాముని క్షేత్రాలలో అత్యంత వైశిష్ట్య ప్రాధాన్యత గల క్షేత్రం భద్రాచలం. రామదాసు సూచించిన ఆరుబయటి విశేష స్థలం మిథిలా కల్యాణ మండపంగా నేడు అలరారుతోంది.శ్రీరాముడు సత్యపాలకుడు.ధర్మాచరణ తప్పనివాడు, ఏకపత్నీ వ్రతుడు, పితృ, మాతృ, భాతృ, సదాచారం, నిగ్రహం, సర్వ సద్గుణాలు మూర్తీభవించిన దయాహృదయుడు. శ్రీరామనవమి రోజున సీతారాముని, లక్ష్మణ, భరత, శతృఘ్న, ఆంజనేయ సమేతంగా ఆరాధించి, వడపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించుకుంటారు.ఆకాశమంత పందిరి...! భూదేవంత మండపం...!వేదగోష పరిమళాలు...!జయ జయ ద్వానాలు...!ఇది..భద్రగిరినా...!?దక్షిణ అయోధ్యపురినా...!?భక్తుల సంభ్రమాశ్చర్యాలు...!ఖచ్చితంగా 12 గంటలకు...!సాంప్రదాయ అభిజిత్ లగ్నాన...!రాములోరు సీతమ్మవారిని పరిణయం మాడారు...! భద్రాచలంలో శుక్రవారం జరిగిన రాములోరి కళ్యాణం వైభోగమే...!ముగ్ధ మనోహరమే...!కనులారా తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి...! భద్రగిరి భక్తులతో పోటెత్తింది...! కమనీయం రాములోరి కళ్యాణం...భద్రాచలం దివ్య క్షేత్రంలో మిథిలా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సీతారాముల పరిణయ వేడుక ఆబాల గోపాలాన్ని మరిపించింది. ఆధ్యాంతం భక్తులను కనువిందు చేసింది. శుక్రవారం వేకువజామునే రామాలయంలో తొలుత అర్చక స్వాములు స్వామివారికి సుప్రభాత సేవ జరిపారు. అనంతరం నివేదన గావించారు. మూలవర్లకు అభిషేకం జరిపారు. తొలుత ఆలయంలో ఏకాంతంగా ధృవమూర్తుల కళ్యాణం నిర్వహించారు. తదుపరి ఉత్సవమూర్తులకు అలంకారం గావించారు.స్వామివారిని పల్లకిపై కూర్చుండబెట్టి వేదమంత్రాలు,బాజా భజంత్రీలు, కోలాట దృశ్యాలు నడుమ ఊరేగింపు నిర్వహించి స్వామివారిని మిథిలా ప్రాంగణం వద్దకు తీసుకువచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు కళ్యాణ తంతును నిర్వహించారు.తొలుత తిరు కళ్యాణ సంకల్పం గావించారు. విశ్వక్సేన పూజ జరిపి, పుణ్యాహవాచనం గావించారు. 24 అంగుళాల పొడవు గల 12 దర్భలతో అల్లిన దర్భతాడును సీతమ్మ వారి నడుముకు బిగించారు. రామయ్య కుడి చేతికి సీతమ్మ వారి ఎడమ చేతికి రక్షా సూత్రాలు తొడిగారు. స్వామివారికి సువర్ణ యజ్ఞోపవీతాన్ని ధరింపచేశారు. అనంతరం కన్యాదానం చేశారు.మధ్యాహ్నం 12 గంటలు సమీపించగానే అభిజిత్ లగ్నాన సీతారాముల వారి శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. జనకమహారాజు, దశరథ మహారాజు తరపున చేయించిన రెండు మంగళ సూత్రాలు శ్రీ భక్త రామదాసు వారు చేయించిన మరొక మంగళసూత్రంతో కలిపి మొత్తం మూడు సూత్రాలతో మాంగల్యధారణ గావించారు. తదుపరి తలంబ్రాల తంతు జరిపారు.శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం సందర్భంగా భక్తులు శ్రీరామ జయరామ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా జయ జయ ద్వానాలు చేశారు. దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో భద్రాచలం పోటెత్తింది. రామాలయ పరిసరాలు కిక్కిరిశాయి. కళ్యాణం అనంతరం భక్తులు భద్రాచల రామున్ని బారులు తీరి మరి దర్శించుకున్నారు. భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. స్థానికులు భక్తులకు అన్నదానం, పులిహోర,మజ్జిగ, మంచినీళ్లు,పానకం అందజేసి తమ భక్తి భావాన్ని చాటారు.పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సీఎం సమర్పణ..రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా భద్రాచలంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ప్రత్యేక హెలికాప్టర్లో భద్రాచలం తరలివచ్చిన సీఎం తొలుత శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని కుటుంబ సభ్యులతో దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద రూ.351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం మిధులా ప్రాంగణంకు చేరుకొని కళ్యాణాన్ని తిలకించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనం కృష్ణ దొర, పలువురు న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, భద్రాచలం రామాలయం ఈవో దామోదర్ రావు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



వాస్తవం : బీర్కూరు

బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం పచ్చని తోరణాలు, రంగురంగుల పూల అలంకరణలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించబడింది. .వేద పండితులు వేద మంత్రాల ఘోషల మధ్య, సంప్రదాయ విధానాల ప్రకారం సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, హారతుల మధ్య కళ్యాణ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది.మహోత్సవానికి కిష్టాపూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు. మహిళలు, యువకులు, వృద్ధులు భక్తి భావంతో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలు, అన్నదానం నిర్వహించి అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మానేవ్వా గాంగొండ, ఉప సర్పంచ్ హట్కరి కృష్ణ,కిష్టాపూర్ వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు, యువత,మహిళలు,గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీరామనవమి సందర్భంగా...

## సీతమ్మ కళ్యాణం...రామయ్య వైభోగం

వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై శ్రీ సీతారాముల స్వామివారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికను రంగురంగుల పూలతో, మామిడి ఆకులు, అరటి తోరణాలతో అద్భుతంగా అలంకరించారు. సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే  ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ కు, ఆలయ ఈవో ఎల్. రమాదేవికి అందజేశారు. అదేవిదంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్  తరఫున కూడా ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పించబడ్డాయి. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు కూడా పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రాగానే అర్చకులు, వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో స్వామివారి శేష వస్త్రం,  లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి కన్యాదాతలుగా మరింగంటి విజయసారథి--కర్ణ దంపతులు పాల్గొన్నారు.ఈ కళ్యాణోత్సవాన్ని దర్శించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చినారు. వచ్చిన భక్తులకు ఎ





లాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే, వేములవాడ ఆర్డీఓ  రాధా బాయి, ఆలయ అధికారులు, ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కమనీయం... రమణీయం.. అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



వాస్తవం : చందుర్తి

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంతో పాటు జోగపూర్ గ్రామ శివారు శ్రీ రామాలయంలో, లింగంపేట, కట్ట లింగంపేట, మల్యాల గ్రామాల్లో శుక్రవారం కమనీయంగా...రమణీయంగా...   శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని  అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.దేవత ప్రతిమలను ఊరేగింపుగా తీసుకువచ్చి కళ్యాణ మండప వేదికలో తీర్చి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమకూర్చగా ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో సంప్రదాయంగా శాస్త్రక్తంగా  ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి శ్రద్ధలతో భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించి వీక్షించి మొక్కులు సమర్పించారు.శ్రీరామ నామస్మరణాలతో మార్మోగింది. సీతారాముల కల్యాణ ఉత్సవాల్లో భక్తులు తనయత్వం పొందారు. హనుమాన్ దీక్షకారులు శ్రీరామ నామస్మరణతో భజనాలు చేశారు.ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, రాజకీయపక్ష నాయకులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.శ్రీ సీతారాముల కళ్యాణం తంతు తర్వాత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## కూచారం ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.శుక్రవారం గ్రామంలోని శ్రీ కోదండరామచంద్ర స్వామి దేవాలయాన్ని గ్రామస్తులు మావిడి తోరణాలతో అలంకరించి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.సీతారాముల  కళ్యాణానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ ప్రసాదాలు స్వీకరించారు.ప్రతాపరెడ్డి ని ఆలయ నిర్వాహకులు జక్కడి ఇంద్రసేనారెడ్డి,నాయిని లక్ష్మీనరసింలు గౌడ్,నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ లు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మం



డల అధ్యక్షులు ఇమాంపురం శేఖర్ గౌడ్,పర్కిబండ మాజీ సర్పంచ్ పూల అర్జున్,కుచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్,పరిసర ప్రాంతాల ప్రజలు,గ్రామస్తులు,భక్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

### ప్రజల అవసరాలకు అనుగుణంగా నిలువలు ఉన్నాయి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు.ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తొందరపడి గ్యాస్ బుక్ చేసుకోవద్దని తెలిపారు.తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయమై జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 80084 29



738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియచేయవచ్చని పేర్కొన్నారు.ఎల్పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతోపాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



శనివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవలని రాజన్న సిరిసిల్లజిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు.ఈలోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ వివాదాలు,ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు, ఇతర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని సూచించారు.జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు.కాబట్టి తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం

వాస్తవం : దౌల్తాబాద్



అంకిరెడ్డిపల్లి వీరానగర్ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు సిందం శశికాంత్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వీరానగర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ పనులను దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొల్లపల్లి కనకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పటి సుధాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు మెరుగుపరిచి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకంలో అంకిరెడ్డిపల్లి వీరానగర్ గ్రామాలకు 15 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొమ్మ మల్లేష్, వీరానగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు కంచుగట్ల భిక్షపతి, ఎల్. సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రాజు, పల్పునూరి సంతోష్ రెడ్డి, ఉప్పరి రాజు, గట్ల మహిపాల్, బీజేపీ నాయకులు ఎక్కాల అశోక్, పల్పునూరి రాజిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో నవగ్రహాల ప్రతిష్ఠాపనం

## రాములోరి కళ్యాణంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

వాస్తవం : వేములవాడ రూరల్



వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం నవగ్రహాల ప్రతిష్ఠాపన, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పుణ్యకార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ...గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మామిండ్ల అమర్నా, రేగుల శ్రీకాంత్, జంకె మధు, లికిత శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కవిత- తిరుపతి, ఆలయ చైర్మన్ పోగుల రాకేష్, వైస్ చైర్మన్ చెక్కరి తిరుపతి, బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాచనపల్లి, కేశవాపురం గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

వాస్తవం : మాడుగులపల్లి



మాడుగులపల్లి మండలం మాచనపల్లి, కేశవాపురం గ్రామంలో శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం పచ్చని తోరణాలు, రంగు రంగుల పూల అలంకరణలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించబడింది వేద పండితులు వేద మంత్రాల ఘోషల మధ్య, సంప్రదాయ విధానాల ప్రకారం సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, హర్షధ్వానాల మధ్య కళ్యాణ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది.మహోత్సవానికి మహిళలు, యువకులు, వృద్ధులు భక్తి భావంతో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు కుందూరు లింగారెడ్డి. దాసిరెడ్డి వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు, మరియు సర్పంచులు. పాలకవర్గం.గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకులంలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుకుంటున్న విద్యార్థి నేరెళ్ల విగ్నేష్ గౌడ్ మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాలకు సీటు సాధించినందుకు గాను మండల విద్యాధికారి ఓరుగంటి వినయ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, సర్పంచ్ బొడిగె లావణ్య- అనిల్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రయోజకులుగా మార్చుటకు ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి శక్తికి మించి పని చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ శనిగరపు స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిప్రియ, ఎగోళం మాధవి, యాస నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మియాపూర్ ప్రతి దేవస్థానంలో శ్రీరాములోరి కల్యాణం



వాస్తవం : శేర్లింగంపల్లి

శ్రీ విజయ వినాయక యూత్ అసోసియేషన్, శివాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన సీతారాముల కళ్యాణం ఘనంగా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో నిర్వహించినారు. కళ్యాణ అనంతరం బెల్లం పానకం, వడపప్పు, ప్రసాదం స్వీకరించినారు. తదన అనంతరం పారునంది రమేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడిన అన్న ప్రసాద కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించినారు. మియాపూర్ న్యూ కాలనీ శ్రీ విజయ వినాయక యూత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనినారు.

# సిసి రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ



వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని పాలట గ్రామంలో సర్పంచ్ నీలం సాయికుమార్ గౌడ్,పాలకవర్గ సభ్యులతో కలిసి శుక్రవారం నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులుకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ గ్రామంలో మిగిలి ఉన్న పనులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు,పంచాయతీ సెక్రెటరీ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# కమనీయం సీతారాముల కళ్యాణం

### తరలివచ్చిన భక్తజనం

### పట్టు వస్త్రాలు సమర్పించిన సుభాష్ రెడ్డి దంపతులు

వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరనాలు. భక్తుల జయ జయ ధ్వనుల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా జరిగింది. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలోని ఇందు ప్రియల్ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పెళ్లి పందిరిలో శ్రీ సీతారాముల కళ్యాణాని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ వాస్తవ్యులు అన్నా రెడ్డి గారి సుభాష్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. డప్పు వాయిద్యాల మధ్య ఎదుర్కోలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం గ్రామంలో సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అన్నా రెడ్డి గారు సుభాష్ రెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాల నుంచి స్వామివారి కళ్యాణం తొలగించేందుకు భక్తులు పెద్ద సంఖ్య తర



లి రావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శ్రీరామ నామ స్మరణతో గ్రామం మార్మోగిపోయింది. తొమ్మిది రోజులపాటు జరుగుతుండంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 31 మంగళవారం రోజున సీతారాముల విమాన రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం దౌల్తాబాద్ లో ఎస్సై అరుణ్ కుమార్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

## దాతల సహకారంతో వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాస్తవం : మనోహరాబాద్

దాతల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించినట్లు పాలట సర్పంచ్ నీలం సాయికుమార్ తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని పాలట గ్రామంలో ప్రవీణ్ జైన్ సహకారంతో సర్పంచ్ నీలం సాయికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రావణి మహేష్, వార్డు సభ్యులు మధు, సంతోష్, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత

### దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

### దౌల్తాబాద్ మండలంలో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

వాస్తవం : దౌల్తాబాద్

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మౌలిక వసతుల కల్పనకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు తిర్మలాపూర్, మల్లేశంపల్లి, శేరిపల్లి గ్రామాల్లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిర్మలాపూర్, గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, రూ.8 లక్షలతో అంగన్వాడి భవనం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే మల్లేశంపల్లిలో రూ.5 లక్షలతో మురుగు నీటి, కాలువ, శేరిపల్లిలో రూ.10 లక్షల తో మురుగు నీటి కాలువ , దౌల్తాబాద్ లో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వమని ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, గ్రామాల



అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, తిర్మలాపూర్ సర్పంచ్ బండారులాలు, మల్లేశం పల్లి సర్పంచ్ జక్కా యశోద, శేరిపల్లి సర్పంచ్ పెరుమండ్ల నరసింహులు, దౌల్తాబాద్ సర్పంచ్ అనురాధ రమేష్, గోవిందపూర్ సర్పంచ్ దాస్, ఉప సర్పంచ్ లు గడ్డం నాగరాజు, ఆది బాలకృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల స్వామి, లలిత కృష్ణ, సత్యపాల్, పడాల మల్లేశం, తలారి నరసింహులు, సాయిలు, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవం కథనానికి స్పందన



వాస్తవం : రాజేంద్రనగర్

ఎట్టకేలకు జలమండలి అధికారులు స్పందించడంతో తాగునీటి వృధాకు అడ్డుకట్టపడింది. ఈనెల 23న ప్రతి నీటి బొట్టుకు లెక్క చెప్పాల్సిందే కథనం వాస్తవం దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. గురువారం సాయంత్రం జలమండలి సిబ్బంది త్రాగునీటి పైప్ లైన్ కు మరమ్మత్తులు చేపట్టారు. అధికారులు సమస్యను పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలం కావడంతో ప్రజలకు తాగు నీటి విషయంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం



వాస్తవం : అందోల్

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం శుక్రవారం జోగిపేట బస్టాండ్ లో శ్రీ సత్యసాయి సేవా సమితి జోగిపేట వారి ఆధ్వర్యంలో చలివేంద్రమును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ హాజరై చలివేంద్రమును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసత్యసాయి సేవా సమితి వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారన్నారు. గౌరవ సూచకంగా డిపో మేనేజర్ని సేవాసమితి వారు శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్, సేవాదళ్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

### కనగర్తిలో విషాదం

వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో వడదెబ్బకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీ మృతి చెందడంతో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన పులి రవి (38) ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక వడదెబ్బకు గురయ్యారు. తోటి కూలీలు గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, దురదృష్టవశాత్తు మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయారు. రవి మరణంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఆరు నెలల క్రితమే తన చిన్న కూతురు మరణించిన బాధ నుండి కోలుకోకముందే, ఇప్పుడు ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్య నిర్మల, మరో చిన్న పాప అనాథలయ్యారు. అప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని రవి మరణం మరింత కృంగదీసింది. ఈ ఘటనతో కనగర్తి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ప్రభుత్వం స్పందించి, ఆపదలో ఉన్న ఆ పేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



# నేరాల నియంత్రణలో సీసీ కెమెరా పాత్ర కీలకం

## హుస్నాబాద్ ఏసిపి సదానందం



వాస్తవం : హుస్నాబాద్

నేరాలు నియంత్రించడంలో నిఘానేత్రాలు ఉపయోగపడతాయని హుస్నాబాద్ ఏసీపీ సదానందం అన్నారు. ప్రజల రక్షణ మరియు నేర నియంత్రణే లక్ష్యంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ప్రతిష్టాత్మంగా చేపట్టిన సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో కూచనపల్లి గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 5 అత్యాధునిక సోలార్ ట్రై యాంగిల్ 4కే సి.సి. కెమెరాలను శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో నేరాల నియంత్రణకు, భద్రతను పెంపొందించడానికి గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసులతో సహకరించడం అభినందనీయమని అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో సి సి కెమెరాల ఏర్పాటు వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా పట్టుకోవడానికి ఈ నిఘా నేత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో నేరాలు నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీను, ఎస్.ఐ లక్ష్మ రెడ్డి , విపిఒ కుమార్, గ్రామ సర్పంచ్ మరియు కూచనపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అఖండ హరినామ సప్త చివరి రోజు కాల కీర్తన



వాస్తవం : బీర్కూరు

బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో 8 రోజులపాటు సప్త నిర్వహించడం జరిగింది చివరి రోజు అయిన కల కీర్తన అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సప్తను విజయవంతం చేశారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం

## పాల్గొన్న అంతర్గం సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్,మూర్ మూర్ హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు





వాస్తవం : రామగుండం రూరల్

భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆంగోతు లక్ష్మి సూరి నాయక్ వారి కుటుంబ సభ్యులు...పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్,మూర్ మూర్ హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఏటా కులమతాలకతీతంగా ప్రతి పండుగను కూడా ప్రజల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. దీనిలో భాగంగానే సీతారాముల కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణుల మధ్య వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని దీనికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సీతారాముల కళ్యాణం మహోత్సవం నిర్వహించడం జరిగిందని సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆంగోతు లక్ష్మీ- సూరీ నాయక్ దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకట స్వామి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారి పెరంబోదురు రామాచార్యులు, గ్రామ సర్పంచులు ఆంగోతు రవికుమార్ నాయక్, మురుమూరు గ్రామ హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు, గోలివాడ యూత్ కమిటీ సభ్యులు, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, వివిధ గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు ,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



వాస్తవం : అడ్డగూడూరు

శ్రీరామ నవమి వేడుకలను మండలంలోని అడ్డగూడూరు, జానకిపురం, చౌళ్లరామారంతో పాటు పలు గ్రామలప్రజలు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే రామాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా అర్చకులు జరిపించారు. గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,పలు పార్టీల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవానికి సహకరించిన అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు



## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి

వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా యంత్రాంగానికి ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం సాఫల్యానికి కృషి చేసిన ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు, ఇతర సిబ్బందికి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కన్నుల పండువగా రాములోరి కళ్యాణం



వాస్తవం : రాజేంద్రనగర్

శ్రీరామనవమి పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ గూడా మల్లన్న స్వామి దేవాలయం, మధుబన్ కాలనీలోని రామాలయం సీతారాముల కళ్యాణ వేడుకలకు ముస్తాబయ్యాయి. ఈ ఉత్సవాలకు బిజెపి పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులతో దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో జరిగిన కళ్యాణోత్సవాన్ని వీక్షించారు.

## కమనీయం... రమణీయం..

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

### స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్ మాధవి మధుకర్

వాస్తవం : శంకరపట్నం

శ్రీ శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శంకరపట్నం మండలంలోని కాచాపూర్ గ్రామంలో శుక్రవారం హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఊకంటి మాధవి మధుకర్ స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి మొక్కులు సమర్పించారు. ఆలయ ప్రాంగణం మొత్తం శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. భజనలు నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి, చాడ ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్, నాంపల్లి శ్రీధర్, బుర్ర శ్రీధర్, మల్లేశం, లలిత, స్వరూప, తిరుమల, సంపత్ రావు, శారద, రాజు, ఐలయ్య, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.













## వాగడ్డ హనుమాన్ ఆలయంలో 108 చాలీసా పారాయణం



వాస్తవం : లక్ష్మణ చందా
లక్ష్మణ చాందా గ్రామంలో వా గడ్డ హనుమాన్ మందిరం లో దీక్ష తీసుకున్న సాములు శ్రీరామనవమి సందర్భంగా ఆ లయంలో 108 చాలీసా పారాయణం చేయడం జరిగింది . ఇందులో 100 మంది సాములు పాల్గొని నియమనిష్ఠలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. తర్వా త ఆంజనేయ స్వామి విగ్రహానికి పాలాభిషేకం చేయడం మరియు గ్రామంలో వీధి వీధినా స్వామి వారి పల్లకిని ఊరే గింపుగా వెళ్లడం స్వామివారికి ఆడపడుచులు హారతులు స మర్పించడం ఈ ఊరేగింపులో స్వాములతోపాటు గ్రామ ప్ర జలు పాల్గొని స్వామి వారి ఊరేగింపును విజయవంతం చే యడం జరిగింది.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్



వాస్తవం : చెన్నూర్ ఆర్సి
మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పురాణం సతీష్ హాజరై సీతసమేత రామ చంద్ర స్వామి కళ్యాణంలో పాల్గొని పూజ నిర్వహించి ఊరి ప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మా జీ ఎమ్మెల్సీ అన్నదాన వితరణ చేసినందుకు గ్రామస్తులు శాలువాతో సన్మా నం చేయడం జరిగింది.

## ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



వాస్తవం : అడ్డగూడూరు
మండల పరిధిలోని ధర్మారం బిక్కేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తు న అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన తుప్పతి కృష్ణ మూర్తి తండ్రి మల్లయ్య(48) అక్రమంగా ఇసుక తరలిస్తుం డగా నమ్మదగిన సమాచారం మేరకు అడ్డగూడూర్ ఎస్ ఐ వెంకట్ రెడ్డి అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నిందితుడు ఆత్మకూరు మండ లం ఖప్రాయిపల్లి సబ్ స్టేషన్ లైన్ మెన్ గా విధులు నిర్వర్తి స్తున్నారని తెలిపారు.

# విలేకరులకు ఆరోగ్య బీమా అమలు చేయాలి

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ డిమాండ్



వాస్తవం : కాటారం
తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పత్రిక విలేకరులకు సమగ్ర ఆరోగ్య భీమా పథకం అమలు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. కాటారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ, సమాజ సేవలో ముందుండే విలేకరు లకు తగిన రక్షణ, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రధాన డిమాండ్లను వె ల్లడించారు. వృత్తి నిర్వహణలో మరణించిన విలేకరుల కు టుంబాలకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వి లేకరులకు మెరుగైన వైద్య సౌకర్యాలతో పాటు ఆరోగ్య భీమా అందించాలని కోరారు. కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న వి ధంగా విలేకరులకు ప్రోత్సాహక పథకాలు తెలంగాణలో కూ డా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా విలేకరుల కు పెన్షన్, రైల్వే పాసులు, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, వారి పిల్లలకు ఉచిత విద్య, వైద్య స దుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసు పత్రుల్లో ఉచిత వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాల ని పేర్కొన్నారు. వృత్తి నిర్వహణలో ఎదురయ్యే ప్రమాదాలు, స మస్యల నుండి రక్షణ కల్పించేలా చట్టబద్ధమైన భద్రతా కవ చం ఏర్పాటు చేయాలని, ఈ అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చట్టం తీసుకురావాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో పా లక, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలనలో విలేకరులకు తగిన గౌరవం, భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రసన్న ఆంజనేయ ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



వాస్తవం : కాటారం
కాటారం మండలం బయ్యారం గ్రామంలోని ప్రసన్న ఆంజనే య స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మ హోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం ప చ్చని తోరణాలు, రంగురంగుల పూల అలంకరణలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించబడింది. ప్రత్యేకంగా ఏ ర్పాటుచేసిన కళ్యాణ మండపం భక్తులను ఆకట్టుకునేలా తీర్చి దిద్దారు. వేద పండితులు వేద మంత్రాల ఘోషల మధ్య, సంప్రదాయ విధానాల ప్రకారం సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, హారతుల మధ్య కళ్యాణ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది. మహోత్సవానికి బయ్యారం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు. మహిళలు, యువకులు, వృద్ధులు భక్తి భావంతో పాల్గొని స్వా మివారి దివ్య దర్శనం పొందారు. కార్యక్రమం అనంతరం భ క్తులకు ప్రసాదాలు, అన్నదానం నిర్వహించి అందరికి పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇనుగాల లింగయ్య, ఉప సర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్ పర్సన్ ప ంత కానీ తిరుమల సమ్మయ్య, వైస్ చైర్మన్ చిన్నాల బ్రహ్మరెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, బయ్యారం వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపద్బాంధవులు, మెరుగైన వైద్యం అందిస్తున్న 108 వాహన సిబ్బంది



వాస్తవం : చెన్నూర్ ఆర్సి
రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులను అత్యవసర పరిస్థితుల్లో రో గులకు 108 వాహన సిబ్బంది తరలిస్తూ మెరుగైన వైద్య చి కిత్స అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లా లో 18 అత్యవసర 108 అంబులెన్స్ వాహనాలు ఉండగా ఒ క్క వాహనంలో ఈఎంటి పైలెట్ లు విధులు నిర్వహిస్తారు. ఈ ఎంటిలు వైద్య సేవలు వైద్య పరిజ్ఞానంపై అవగాహన ఉండ డంతో అత్యవసర వాహనంలో గర్భిణీలకు అనుకొని పరిస్థితు ల్లో పురిటి నొప్పులు వస్తే 108 రాష్ట్ర ప్రధాన కార్యాలయం లోని డాక్టర్లతో చరవాణిలో సంప్రదిస్తూ సుఖ ప్రసవం చేస్తు న్నారు. ముందే వైద్య పరీక్షలు గర్భిణీలు ప్రసవానికి ప్రభుత్వ ఆసుపత్రికి రావడానికి 108 అత్యవసర వాహనంలో ఎక్కగా నే బీపీ మధుమేహం పరీక్షలన్నీ ఈఎంటి నిర్వహిస్తున్నారు ప్రసవానికి సంబంధించిన సమాచారం గతంలో సాధారణ ప్రసవం? లేదా ఆపరేషన్ ?అని తెలుసుకుంటారు ఆసుపత్రికి వెళ్లే సమయంలో మార్గమధ్యంలో ఉన్నప్పుడు పురిటి నొప్పు లు ఎక్కువ వచ్చిన శిశువు బయటకు వచ్చినట్లు అనిపించినా వెంటనే సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులకు ఆశా కా ర్యకర్తలకు తెలియజేయమని చెప్తారు వైద్యులు ఇచ్చిన సమ యం కంటే ముందుగానే నొప్పులు రావడం వల్ల అత్యవసర వాహనంలో ఎక్కువ ప్రసవాలు జరుగుతున్నాయని వైద్యులు చెప్తున్నారు. మంచిర్యాల జిల్లాలో వివిధ అంబులెన్స్ వాహనా ల్లో గత మూడు నెలలో నిర్వహించిన సుఖ ప్రసవాలు జనవ రి 35 ఫిబ్రవరి 32 మార్చి నేటి వరకు 36.